
క్లుప్తంగా

జిల్లా వైద్యశాలలో గోడపత్రిక ఏర్పాటు



సాక్షి ఎఫెక్ట్

తెనాలి అర్బన్: తెనాలి జిల్లా వైద్యశాలలో సదరం సర్టిఫికెట్ల కోసం ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదని గోడపత్రికలను ఏర్పాటు చేశారు. సాక్షి దినపత్రికలో 'జిల్లా వైద్యశాలలో దళారుల దందా!' శీర్షికన మంగళవారం కథనం వెలువడింది. దీనిపై స్పందించిన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి ఆసుపత్రిలోని అన్ని ప్రాంతాల్లో వీటికి సంబంధించిన పోస్టర్‌లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నారు. అలానే వైద్యులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సదరం క్యాంప్‌లో అవినీతికి పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. అందరూ పారదర్శకంగా పనిచేయాలని సూచించారు. సమావేశంలో పలువురు అధికారులు, వైద్యులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



తెనాలి అర్బన్: నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ వీఎం.లక్ష్మీపతిరావు సూచించారు. 26వ వార్డు వెటర్నరీ హాస్పటల్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న కల్వర్ట్ నిర్మాణ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం 21వ వార్డులో పారిశుద్ధ్య నిర్వాహణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెనాలి పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆయన వెంట పలువురు మున్సిపల్ అధికారులు ఉన్నారు.

రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేస్తున్న నేటి పాలకులు

కొల్లిపర: దేశ పరిపాలనకు ఆలంబనగా ఉన్న రాజ్యాంగాన్ని నేటి పాలకులు విచ్ఛిన్నం చేస్తున్నారని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్.భావనారాయణ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఆరెమండ కల్యాణ మండపంలో వివిధ రంగాల కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగ మూల స్తంభాలైన ప్రజాస్వామ్యం, లౌకిక తత్వం, ఫెడరలిజం, సామాజిక న్యాయం, స్వావలంబన అంశాలకు నేడు పాలకుల నుంచే ప్రమాదం ఎదురైందని ఆయన పేర్కొన్నారు. సమావేశానికి ములకా శివసాంబి రెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మెడికల్ అండ్ హెల్త్ ఉద్యోగుల నాయకులు శ్యామ్, జయప్రద, నిర్మల జ్యోతి, కోటా చంద్రశేఖర్, ఎం.రమేష్, కుర్ర శివలీల, హైమావతి, రమణ, సీహెచ్ సంతోష్‌కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణంలో తనిఖీ



దుగ్గిరాల: రానున్న మూడు రోజుల్లో రైతు సేవా కేంద్రాలు, సొసైటీలకు 200 మెట్రిక్ టన్నులు యూరియా, డీఏపీ అందుబాటులోకి వస్తుందని ఏవో ఆర్.విజయబాబు తెలిపారు. మంగళవారం ఏవో విజయబాబు, తహసీల్దారు ఐ.సునీత, పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి వ్యవసాయ కో ఆపరేటివ్ సొసైటీలను, ప్రైవేటు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఏవో ఆర్.విజయబాబు మాట్లాడుతూ తనిఖీలలో భాగంగా యూరియా 63, డీఏపీ 132 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని, మండలంలోని కంఠంరాజుకొండూరు గ్రామంలో పురుగు మందుల దుకాణంలో సరైన ప్రొవిజినల్ సర్టిఫికెట్లు లేని రూ.1.86 లక్షల విలువ గల పురుగు మందుల అమ్మకాలు నిలుపుదల చేశామని తెలిపారు. కార్యక్రమంలో విస్తరణాధికారి సీహెచ్ ప్రస్నాన్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ చెక్కు పంపిణీ

పెదవడ్లపూడి(మంగళగిరి): మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెదవడ్లపూడిలో రూ.4.50 లక్షల విలువైన ఎల్‌వోసీ చెక్కు పంపిణీ చేశారు. ముసునూరి గోపాలరావు అనారోగ్యంతో బాధపడుతుండగా సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కును మంగళవారం టీడీపీ నాయకులు బాధితుడు గోపాలరావుకు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ జువ్వాది కిరణ్ చంద్, మాదల రమేష్‌బాబు, అనే చంద్రశేఖర్, జాలాది సందీప్ తదితరులు పాల్గొన్నారు.

చవితి వేడుకలకు వేళాయె

- కొనుగోలుదారులతో వీధులు కిటకిట
- జోరుగా పత్రి, పూలు, పళ్లు విక్రయాలు
- మండపాలకు తరలివెళుతున్న గణనాథులు



వేడుకలకు సిద్ధమైన గణనాథుడు



కొనుగోలుదారులతో కిక్కిరిసిన మార్కెట్ సెంటర్

తెనాలి: పట్టణ వీధుల్లో వినాయక చవితి పండుగ వాతావరణం సంతరించుకుంది. ఎటుచూసినా జనంతో వీధులన్నీ కిక్కిరిసి కనిపించాయి. పట్టణంలోని కూడలి ప్రాంతాలతో సహా ప్రధాన వీధులన్నీ వినాయకుడి ప్రతిమలు, చవితి పూజకు అవసరమైన పత్రి, ఇతర పూజా సామాగ్రితో కనువిందు చేస్తోంది. వీటి కొనుగోలు కోసమని వచ్చిన జనంతో అన్ని చోట్లా రద్దీ నెలకొంది. పలు ప్రాంతాల్లో వినాయక చవితి పూజా పందిళ్లు పోటాపోటీగా ఏర్పాటుచేశారు. భారీ విగ్రహాలను తీసుకొచ్చి, డీజే సహా పందిళ్లను రకరకాలుగా అలంకరణ చేస్తున్నారు.

నెలకొన్న సందడి..

పట్టణ అయితానగర్, సుల్తానాబాద్ ప్రాంతాల్లోని వినాయక విగ్రహాల తయారీ కేంద్రాల్లో ఆదివారం ఉదయం నుంచే సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఉత్సవ నిర్వాహకులు తమకు నచ్చిన విగ్రహాన్ని ఎంచుకోవడం.. తమతో పాటు తెచ్చుకున్న వాహనంలో లోడు చేసుకుని తీసుకువెళ్లడంతో పండుగ సందడి నెలకొంది. గతేడాదితో పోలిస్తే ఈసారి గణపతి విగ్రహాల ధరలు హెచ్చుగా ఉన్నాయని ఉత్సవ నిర్వాహకులు తెలిపారు. 3 అడుగుల విగ్రహం నుంచి 9 అడుగుల విగ్రహాల వరకు విక్రయిస్తున్నారు. సైజు ప్రకారం రూ.6 వేల నుంచి రూ.25 వేల వరకూ విగ్రహాల ధరలు పలుకుతున్నాయి.

ముస్తాబైన భారీ గణపతి..

వినాయక చవితి వేడుకకు తెనాలిలో భారీ గణపతిని ముస్తాబు చేశారు. తెనాలి–విజయవాడ రోడ్డులో ఊరి పొలిమేరల్లోని 59.5 అడుగుల ఈ భారీ వినాయక విగ్రహం వార్షిక చవితి వేడుకలకు సిద్ధం చేశారు. పట్టణానికి చెందిన స్నేహితులు కోటా శ్రీనివాస్, అమిరినేని రాజా, కొణిజేటి గోపీకృష్ణ ఆధ్వర్యంలో ఈ విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. 1997లో శ్రీత్రిదండి రామానుజ చినజీయరుస్వామి ఆవిష్కరించారు. ఏటా వినాయక చవితికి 3 రోజుల పాటు ఉత్సవాలను జరుపుతూ వస్తున్నారు.



అమ్మకానికి సిద్ధంగా ఉన్న వినాయక ప్రతిమలు

అమ్మకాలకు పూజా సామగ్రి..

గణపతి పూజకు కావాల్సిన చిన్న వినాయక ప్రతిమలు రకరకాల సైజుల్లో ప్రధాన వీధుల్లో కొలువుదీరాయి. వీటిల్లో మట్టి విగ్రహాలే కాకుండా, వివిధ రంగుల్లోనూ ముస్తాబయి ఉన్నాయి. మార్కెట్ వంతెనలు, గంగానమ్మ వంతెన, పాత వంతెన, మెయిన్‌రోడ్డు, బోసురోడ్డు, బుర్రిపాలెం రోడ్డులో పత్రి, పూజా సామాగ్రి విక్రయించే తాత్కాలిక దుకాణాలు ఏర్పాటయ్యాయి. వీటితో పాటు పాలవెల్లువ, మొక్కజొన్న కంకెలు, వెలగ పండ్లు, మామిడి ఆకులు, అరటి బోదెలు, వివిధ రకాల పండ్లు, వ్రత పుస్తకాలతో రోడ్లకు ఇరువైపులా అమ్మకాలు జోరందుకున్నాయి. పూజా సామగ్రి సైతం గతంలో కంటే రెండు రెట్లు ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారని కొనుగోలుదారులు వాపోయారు.



పత్రి, పళ్లు అమ్మకాలు

ఉచితంగా మట్టి గణపతి ప్రతిమల పంపిణీ



ప్రతిమలు పంపిణీ చేస్తున్న కల్కి సేవా సమితి సభ్యులు



ప్రతిమలను పంపిణీ చేస్తున్న సభ్యులు



ప్రతిమలను పంపిణీ చేస్తున్న కమిషనర్ లక్ష్మీపతి



మట్టితో ప్రతిమలను చేసిన విద్యార్థులు

తెనాలి టౌన్: రూరల్ మండలం బుర్రిపాలెం గ్రామంలోని శ్రీ పరంజ్యోతి కల్కి సేవా సమితి ఆధ్వర్యంలో తెనాలి పట్టణ, పరిసర గ్రామాల్లో మంగళవారం ప్రజలకు మట్టి గణపతి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. స్థానిక బుర్రిపాలెం రోడ్డు, మారీసుపేటలోని శ్రీ బాలత్రిపుర సుందరీ సమేత చంద్రమౌళేశ్వరస్వామి దేవస్థానం, చెంచుపేటలోని అమరావతి కాలనీ, బుర్రిపాలెం, చక్రాయపాలెం గ్రామాల్లో సేవా సమితి సభ్యులు పాల్గొని ప్రతిమలను స్థానికులకు అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

తెనాలి: చెంచుపేటలోని అమరావతి కాలనీలో అమరావతి మహిళా వాకర్స్ ఆధ్వర్యంలో మంగళవారం మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాకర్స్ అధ్యక్షురాలు ఎస్.అనూరాధ, కార్యదర్శి కె.జ్యోతి 200 విగ్రహాలను ప్రజలకు అందజేశారు. 8 ఏళ్లుగా మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు అనూరాధ తెలిపారు.

బ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో..

కొల్లిపర: మండల బ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం 500 మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. స్థానిక బ్రాహ్మణ భవన్‌లో బ్రాహ్మణ ఐక్యవేదిక నాయకులు పోగుల రామలింగేశ్వర శర్మ, జగన్నాథ ఆచార్యులు, సూర్యనారాయణ శాస్త్రి, ఉదయభాస్కర్, రాంబాబు, నిరంజన్ కుమార్, వీరభద్రరావు, రమణశర్మ ప్రజలకు మట్టి వినాయకులను అందించారు.

తెనాలి: రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో మంగళవారం 2,000 మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. స్థానిక శివాజీచౌక్‌లో ఏర్పాటైన కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ వల్లూరు లక్ష్మీపతి ముఖ్యఅతిథిగా హాజరై ప్రతిమలను ప్రజలకు అందజేశారు. పర్యావరణ పరిరక్షణకు రోటరీ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఆయన అన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్, క్లబ్ కార్యదర్శి గుమ్మడి వెంకటనారాయణ, కోశాధికారి వెంపటి హరిప్రసాద్, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సభ్యులు గుత్తా వెంకటరత్నం, కన్నెగంటి మురళి, పావులూరు రాంబాబు, ఐపీపీ ఈదర శ్రీనివాసరావు, గుమ్మడి ప్రసాద్, అర్జున, రాజేంద్రప్రసాద్, కిరణ్, శ్రీధర్, సుబ్బారావు, కీట్స్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. స్థానిక అయితానగర్‌లోని ఎస్‌ఎస్‌ఎస్ మున్సిపల్ హైస్కూలులో విద్యార్థులతో మట్టి వినాయక ప్రతిమలను తయారుచేయించారు. ప్రధానోపాధ్యాయుడు కరిముల్లా, ఉపాధ్యాయులు బెల్లంకొండ వెంకట్, సీఆర్‌పీ శ్రీదేవి, శ్రీనివాసరావు, సోమశేఖర్, సంపూర్ణ, ప్రకాష్ పాల్గొన్నారు.

మేళాలో 54 మందికి ఉద్యోగాలు

ఫిరంగిపురం: మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి కె.సంజీవరావు మాట్లాడుతూ 12 కంపెనీల ద్వారా ఉద్యోగఅవకాశాలు కల్పిస్తునట్లు తెలిపారు. ఇంటర్వ్యూలకు 142 మంది పాల్గొనగా వారిలో 54 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేసినట్లు ఎంపీడీవో పి.శివసుబ్రహ్మణ్యం తెలిపారు.



ఏకలవ్యునికి నివాళులు



తాడేపల్లిరూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏకలవ్యుని విగ్రహం ఏర్పాటు చేసి 24 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం ఏకలవ్య గిరిజన సేవా సమితి ఆధ్వర్యంలో ఏకలవ్యుని, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమితి నాయకులు మాట్లాడుతూ ఏకలవ్యుడు త్యాగ పురుషుడని, గురువు కోరిక మేరకు బొటన వేలిని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. పట్టుదల, మంచి సంకల్పం ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చనడానికి ఏకలవ్యుడే నిదర్శనమని పేర్కొన్నారు. నేటి యువత ఏకలవ్యుని ఆదర్శంగా తీసుకుని జీవితంలో ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో ఇట్టా భాస్కర్, కట్టా వెంకటేశ్వర్లు, ఉయ్యాల శ్రీనివాసరావు, బాబూరావు, కన్నారావు, రజని, కళ్యాణి, పండు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువా, టేబుల్స్ బహూకరణ



దుగ్గిరాల: ప్రభుత్వ పాఠశాలకు బీరువా, టేబుల్స్, కుర్చీలు దాతలు బహూకరించారని ప్రధానోపాధ్యాయులు బేతాళ బ్రహ్మయ్య తెలిపారు. మంగళవారం దుగ్గిరాల మండలం చుక్కపల్లివారిపాలెం ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారులు కాజా శ్రీనివాసరావు, కాజా లక్ష్మీనారాయణ సమక్షంలో దాతలు అరిగ కిషోర్, మేకతోటి వెంకయ్య, బుర్ర రమారావు, గాలి గోపిలకు కృతజ్ఞతలు తెలిపి వారిని సన్మానించారు. కార్యక్రమంలో అంజనీదేవి, బుల్లా మరియదాసు, మదన్ మోహన్‌బాబు, ఉన్నం ప్రసాదు పాల్గొన్నారు.

మదర్‌థెరిస్సా జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



బహుమతులు అందుకున్న విద్యార్థులతో రామ్మోహనరావు

తెనాలి అర్బన్: మదర్‌థెరిస్సా జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ తెనాలి అధ్యక్షుడు వై.రామ్మోహనరావు పేర్కొన్నారు. మదర్‌థెరిస్సా జయంతిని గంగానమ్మ పేటలోని తోటకూర సుబ్బారావు మున్సిపల్ పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వ్యాస రచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వెలగా సుభాష్‌చంద్రబోసు, వెలగా శరత్‌బాబు, జంపని పాల్ ప్రసాద్, అలపర్తి రామ్మోహనరావు, హెచ్‌ఎం సోమరౌతు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఐవీపై అవగాహన సదస్సు

మంగళగిరి టౌన్ : యువత, విద్యార్థులతో పాటు ప్రతి ఒక్కరు హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని సీసీపీయూ ప్రాజెక్ట్ మేనేజర్ గంగాభవాని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు నగర పరిధిలోని నేషనల్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఇంటెన్సిఫైడ్ ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు హెచ్‌ఐవీపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాభవాని మాట్లాడుతూ హెచ్‌ఐవీపై అవగాహన ఉండడం వల్ల హెచ్‌ఐవీకి గురికాకుండా చూసుకోవచ్చని, దీనికి చికిత్స కన్నా నివారణే మంచిదని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో హెచ్‌ఐవి పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని అన్నారు. తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

మంగళగిరి టౌన్: స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా విద్యుత్ అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఎం, సీపీఐ, సీపీఐఎంఎల్ నాయకులు అన్నారు. మంగళగిరి నగర పరిధిలోని సీపీఎం కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. 2002 సంవత్సరంలో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో హైదరాబాద్‌లో జరిగిన పోలీస్ కాల్పుల్లో ముగ్గురు మరణించారని అన్నారు. వారిని స్మరించుకుంటూ 28వ తేదీన మంగళగిరి అంబేడ్కర్ సెంటర్‌లో విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ జరుగనుందని.. సభను జయప్రదం చేయాల కోరారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అదానీ స్మార్ట్ మీటర్ల పేరుతో విద్యుత్ వినియోగదారులను దోపిడీ చేయడానికి పూనుకుందని విమర్శించారు. సీపీఎం పట్టణ కార్యదర్శి జవహర్‌లాల్, జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, సీనియర్ నాయకులు రాఘవులు పాల్గొన్నారు.

స్వమిత్వ పథకంతో భూతగాదాలకు పరిష్కారం



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న వైవీడీ ప్రసాద్

తెనాలి టౌన్: స్వమిత్వ పథకంతో భూతగదాలకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు ఇంటి లబ్ధిదారులకు ప్రాపర్టీ కార్డు ఇవ్వనున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో వైవీడీ ప్రసాద్ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం మండలంలోని డిజిటల్ అసిస్టెంట్‌లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లకు స్వమిత్వ సర్వేపై శిక్షణ తరగతులు నిర్వహించారు. వైవీడీ ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, మండల సర్వేయర్ మరకా శ్రీనివాసరావు పాల్గొని డిజిటల్, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లకు పలు సూచనలు చేశారు. డిప్యూటీ ఎంపీడీవో మాట్లాడుతూ.. మండల పరిధిలో 8 గ్రామాలల్లో స్వమిత్వ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెదరావూరు, చావావారిపాలెం, అంగలకుదురు, కొలకలూరు, హాఫ్‌పేట, జగ్గడిగుంటపాలెం, నేలపాడు, బుర్రిపాలెం గ్రామాల్లో సర్వే చేపడుతున్నట్లు వివరించారు. సర్వే పూర్తయిన తరువాత గ్రామాల్లోని ఇంటి లబ్ధిదారులకు ప్రాపర్టీ కార్డు ఇస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజనల్ సర్వేయర్ సారథి, మండల పరిధిలోని డిజిటల్, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

రేపు తెనాలిలో 57వ నూతన శాఖ ఆరంభం

విశాఖపట్నం కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ జేవీ సత్యనారాయణమూర్తి



కార్యక్రమంలో మాట్లాడుతున్న సత్యనారాయణమూర్తి

తెనాలి: సమాజంలో పెరుగుతున్న ఆర్థిక అంతరాల తగ్గింపునకు సహకార వ్యవస్థ బలోపేతమే పరిష్కారమని ది విశాఖపట్నం కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ జేవీ సత్యనారాయణమూర్తి అన్నారు. తెనాలిలోని కొత్తపేటలో గురువారం ఆ బ్యాంక్ 57వ నూతన శాఖను ప్రారంభించనున్న సందర్భంగా మంగళవారం బ్రాంచిలో సంస్థ డైరెక్టర్లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ది విశాఖపట్నం కో–ఆపరేటివ్ బ్యాంక్ తెలుగు రాష్ట్రాల్లో 56 శాఖలతో బహుళ రాష్ట్రాల బ్యాంక్‌గా ప్రజలకు సేవలను అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. భారతదేశ సహకార చిత్రపటంలో నాన్‌షెడ్యూల్డ్ కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుల్లో అతి పెద్దదిగా సహకార సూత్రాలకు కట్టుబడి పనిచేస్తున్నదని తెలిపారు. సమావేశంలో బ్యాంక్ డైరెక్టర్లు ఆచార్య నన్నపనేని అంజయ్య, చిన్నం కోటేశ్వరరావు, చుక్కపల్లి రామారావు, పీవీ మల్లికార్జునరావు, డిప్యూటీ సీఈవో ఎంవీ గణేష్‌కుమార్, విజయవాడ జోనల్ మేనేజర్ ఎన్ఎస్ఆర్ మూర్తి, తెనాలి శాఖ మేనేజరు జీఎల్‌వీ ప్రకాశరావు పాల్గొన్నారు.

పశువులకు డీవార్మింగ్ చేయించాలి



రైతులకు ఉచితంగా మందులు అందిస్తున్న వైద్యులు

దావులూరు(కొల్లిపర): రానున్నది శీతాకాలమని.. కావున పాడి రైతులు ప్రతి ఒక్కరూ పశువులకు డివార్మింగ్ చేయించాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ డి.ఆర్.ప్రభు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని దావులూరు గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ కార్యక్రమంలో భాగంగా పశువులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు కృత్రిమ గర్భధారణ ద్వారా పశువులకు ఆడ దూడ మాత్రమే పుట్టే విధంగా కొత్త సాంకేతికత వచ్చిందన్నారు. దీంతో కృత్రిమ గర్భధారణ చేయవచ్చునని.. పాడి రైతులు ఈ పద్ధతిని వినియోగించుకుని ఆడ దూడలను పొంది పశు సంతతను అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్‌లు ఆర్.అపర్ణ, డాక్టర్ సుధాకర్, పాడి రైతులు పాల్గొన్నారు.

బార్ లైసెన్స్‌కు స్పందించని వ్యాపారులు

- సిండికేట్‌లో ప్రధాన భూమిక పోషిస్తున్న టీడీపీ నాయకులు
- 29 వరకు లైసెన్స్ దరఖాస్తుల గడువు పెంపు

మంగళగిరి: టీడీపీ నాయకుల దెబ్బకు బార్ యజమానులు బెంబేలెత్తుతున్నారు. తమ సిండికేట్‌లో కలవాలని లేదంటే లైసెన్స్ వదిలేయాలని బెదిరిస్తున్నట్లు చర్చ జరుగుతుంది. నేటితో గడువు ముగిసినా లైసెన్స్‌లకు దరఖాస్తులు రాకపోవడంతో అధికారులు చేసేదేమి లేకు గడువును ఈ నెల 29 వరకు పెంచారు. మంగళగిరి సర్కిల్ పరిధిలో 17 బార్‌లున్నాయి. మంగళవారం నాటికి 18 దరఖాస్తులు మాత్రమే రావడంతో అధికారులు ఖంగుతిన్నారు. ఒక్కో బార్‌కు నాలుగు దరఖాస్తులకు మించి వస్తేనే లాటరీ ద్వారా బార్‌లు కేటాయిస్తారు. నాలుగు బార్‌లకు మాత్రమే 4 దరఖాస్తులు రాగా మిగిలిన వాటికి ఒక్కో దరఖాస్తు కూడా రాకపోవడంతో గడువు సమయం పెంచినట్లు అధికారులు తెలిపారు. ఓ ఫైనాన్స్ వ్యాపారి సిండికేట్‌కు నాయకత్వం వహిస్తూ లైసెన్స్‌ల కొరకు దరఖాస్తులు చేసే వారిని బెదిరింపులకు గురి చేస్తున్నట్లు టీడీపీలో తీవ్ర చర్చ జరుగుతుంది. ఇప్పటికే నగరంలో 17 వైన్స్ ఉండగా 17 బార్‌లకు లైసెన్స్‌లు ఆహ్వానించడం విశేషం. టీడీపీ నాయకుడు కాకపోయినా ఫైనాన్స్ వ్యాపారి అన్నీ తానేనని ఏ బార్ లైసెన్స్ కావాలన్నా తనను కలిసిన అనంతరమే దరఖాస్తు చేయాలని హుకుం జారీ చేయడంతో బార్‌లలో వాటాలు అడుగుతున్నట్లు తెలిసింది. దీంతో బార్‌ల వ్యాపారులు ఆచితూచి అడుగులు వేస్తుండడంతో లైసెన్స్‌లకు ముందుకు రాకపోవడంతో ప్రభుత్వం లైసెన్స్‌లకు గడువు పెంచింది.

మా హాస్పిటల్ డాక్టర్ల కు, సిబ్బందికి మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు వినాయక చవితి శుభాకాంక్షలు
డా॥ అఖిలేష్.టీ M.S.(Ortho)
అవినాష్ నర్సింగ్ హోమ్
సంప్రదించువేళలు : 9a.m to 2.p.m and 6p.m to 8.30p.m
అపాయింట్‌మెంట్స్ కొరకు : 81792 53684
24/7

NARAYANA COLLEGE OF PHYSIOTHERAPY
Recognized by AP State Allied and Health Care Professions Council Vijayawada
Affiliated by NTR University of Health Science Vijayawada(AP)
M.S Educational Charitable Trust
Course Offered
B.P.T - Physiotherapy
(4.5 years Doctor Course)
Qualification : BiPC Pass
Admissions Open
FEATURES
Execellent infrastructure
Well Experienced Faculties
Well Equipped Labotatories
Well Stocked Library
100% Placement Assistance
Good Clinic & Community
Practice in Clinical Training
Government General Hospital
NARAYANA COPD CLINIC
For More information Please Contact
Door No. 5-23-28, Jayaprakash Nagar, Church Street, Ithanagar, Road, Tenali, Guntur Dt, A.P
Cell : 7702714061, 77021 85158
patunkamalakumari@gmail.com narayanacollegeofphysiotherapy@gmail.com

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
90102 23706 (తెనాలి, వేమూరు, రేపల్లె)
99122 25447 (తెనాలి)
Office mail : sakshigntadvt@gmail.com